
www.suryaa.com

సూర్య చిత్ర

www.suryaa.com

శుక్రవారం10 మే 2024





# ఈ భానుమతి సినిమాకు ఓ భానుమతి



# ఈ భానుమతి సినిమాకు ఓ బహుమతి

**హీరోయిన్ సాయి పల్లవి క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. తన మొదటి సినిమా నుంచి విభిన్న పాత్రల్లో నటిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. సెలక్టివ్గా సినిమాలను ఎంపిక చేసుకుంటూ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ను సొంతం చేసుకుంది. తన తొలి తెలుగు సినిమా ఫిదా నుంచి మొన్న వచ్చిన విరాటపర్వం వరకు అన్ని విభిన్నమైన పాత్రల్లోనే నటిస్తూ అభిమానులను అలరిస్తుంది. న్యాచులర్ బ్యూటీ సాయి పల్లవి. గ్లామరస్ పాత్రలకు దూరంగా ఉంటూ పాత్రకు ప్రాధాన్యత ఉన్న చిత్రాలే చేస్తు వస్తుంది. అలా సెలక్టివ్ సినిమాలు చేస్తూ ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు పొందింది.**



అతి తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్గా ఎదిగిన సాయి పల్లవికి సౌత్లో మంచి ఫ్యాన్స్ ఫాలోయింది. ముఖ్యంగా ఆమె డాన్స్కి సపరేట్ ఫ్యాన్ బేస్ ఉందనడంలో సందేహం లేదు. డాక్టర్ చదివిన సాయి పల్లవి సప్లిసిటీకి ప్రతి ఒక్కరు ఫిదా అవుతుంటారు.రెమ్యునరేషన్ను బట్టి కాకుండా కేవలంపాత్రను బట్టి ఆమె సినిమాలను సెలెక్ట్ చేసుకుంటారు. సినిమాల్లో గానీ, ఫంక్షన్స్ కి గానీ సారీ, చుడీదార్స్ తో ఎక్కువగా కనిపిస్తారు. గ్లామర్ షోకి చాలా దూరంగా ఉంటారు. అందుకే ఆమెను చాలామంది ఇష్టపడతారు. సాయి పల్లవి తెలుగులో మొదటి సినిమా ఫిదా. ఈ సినిమా సూపర్ హిట్ అవ్వటంతో తెలుగులో వరుస సినిమాలతోదూసుకుపోయింది. ఇక హద్దులు దాటే గ్లామర్ షోకు సైతం సాయి పల్లవి దూరంగా ఉంటుంది. ఇదే సాయి పల్లవిని ఇండస్ట్రీలో ప్రత్యేక స్థానాన్ని కట్టబెట్టంది.

నేచురల్ బ్యూ టీగా, లేడీ పవర్ స్టార్ గా గుర్తింపు తెచ్చుకుంది. తన సహజ నటనతో పాటు మేకప్ లేకుం డా నేచురల్ లుక్ లోకనిపిస్తూ ఆకట్టుకుంటుంది. ప్రేమమ్ సినిమాతో మలయాళీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ.. ఫిదా మూవీతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ చిత్రంలో సాయి పల్లవి యాక్టింగ్, డాన్స్, లుక్స్ చూసి ఫిదా అయిపోయారు. ప్రస్తుతం నాగ చైతన్య సరసన తండేల్ మూవీలో నటిస్తుంది. అలాగే హిందీలో రామాయణ్ చిత్రంలో సీత పాత్ర పోషిస్తుంది. సూపర్ నేచురల్డ్యాన్సింగ్, యాక్టింగ్ టాలెంట్ ఉన్న సాయి పల్లవి ఫిదా సినిమాతో ఇక్కడి ప్రేక్షకులకు పరిచయమైంది. తెలంగాణ యాసలో తన పెర్ఫామెన్స్తో అదరగొట్టేసింది. అనంతరం మిడిల్ క్లాస్ అబ్బాయి, కణం, పడి పడి లేచే మనసు వంటి సినిమాలతో వరుసగా అలరిస్తూ పోయింది. తర్వాత నాగచైతన్యతో కలిసి లవ్స్టోరీతో భారీ హిట్ను అందుకుంది. ! ఈ క్రమంలోనే పలు తమిళ సినిమాల్లోనూ నటించి మెప్పించింది. ఆమె చేసిన దియా, మారి 2, అథిరన్, పావ కద్తైగల్ వంటి సినిమాలు మంచి టాక్నే తెచ్చుకున్నాయి. ఇంకా చెప్పాలంటే టాక్ ఎలా ఉన్నా ఆమె నటనకు ఎప్పటికప్పుడు క్రేజ్ మరింత పెరుగుతూ వచ్చింది. తెలుగులో చివరిగా నానితో శ్యామ్ సింగరాయ్, రానాతో విరాటపర్వం వంటి చిత్రాలు చేసింది. ఇందులో శ్యామ్ సింగరాయ్యాక్సాఫీస్ దగ్గర బాగా ఆడగా, విరాట పర్వం పర్వాలేదనిపించింది. ఇక చివరిగా ఆమె లేడి ఓరియెంటెడ్గార్గి చిత్రంతో అటు తమిళంతో ఇటు తెలుగులో మెప్పించింది.



సాయి పల్లవి 1992లో కోయంబత్తూర్లో జన్మించింది. చిన్నప్పటి నుంచే నటనపై ఆసక్తి పెంచుకున్న ఈ అందాల తార 20 ఏళ్ల వయసులో చిన్న పాత్రల్లో నటించడం ప్రారంభించింది. అదే సమయంలో చదువును కూడా కొనసాగించింది. 2015లో ప్రేమమ్ సినిమాతో హీరోయిన్గా అరంగేట్రం చేసింది. ఇది బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయ్యింది. ఈ సక్సెస్తో సినిమా ఇండస్ట్రీలో సెటిల్ కావాలని ఎవరైనా అనుకుంటారు కానీ సాయి పల్లవి అందుకు విభిన్నంగా ఆలోచించింది. మెడికల్ డిగ్రీని పూర్తి చేయాలని నిర్ణయించుకుంది. దీనికోసం జార్జియాలోని టిబిలిసీ (ట్బిలిసి)కి వెళ్లి ఎంబీబీఎస్ చదివింది. 2016లో డాక్టర్గా అర్హత సాధించాక భారతదేశానికి తిరిగి వచ్చింది.



వైద్య వృత్తిని కొనసాగిస్తూనే, మళ్లీ నటనలోకి ప్రవేశించింది. 2016 నుంచి సాయి పల్లవి కలి, మిడిల్ క్లాసు అబ్బాయి, ఫిదా, మారి 2, అతిరన్, లవ్ స్టోరీ, శ్యామ్ సింగ రాయ్ వంటి సినిమాల్లో నటించి విమర్శకుల ప్రశంసలు అందుకుంది. గార్గి (2022) చిత్రంలో అద్భుతమైన నటనకు గాను అనేక ఉత్తమ నటి అవార్డులు అందుకుంది. లవ్ స్టోరీ సినిమా ఆమెకు కమర్షియల్ హిట్ను అందించింది, ఇది బాక్సాఫీస్ వద్ద రూ.60 కోట్లు వసూలు చేసింది. అలా సినిమాల్లో రాణిస్తూ నేడు సౌత్ ఫిలిం ఇండస్ట్రీలో మోస్ట్ పాపులర్ హీరోయిన్స్లో ఒకరిగా నిలుస్తోంది



ఇక గార్గి(2022) తర్వాత సాయి పల్లవి మళ్లీ స్క్రీన్పై కనిపించలేదు. కేవలం ఆధ్యాత్మిక ప్రదేశాల టూర్లకు తిరుగుతూ ప్రొఫెషనల్లైఫ్కు కాస్త గ్యాప్ ఇచ్చింది. ఇక ఈ మధ్యనే ఆమె చెల్లికి కూడా ఎంగేజ్మెంట్అయింది. ఈ హడావుడిలోనే గడిపేసింది. ప్రస్తుతం తమిళంలో శివ కార్తికేయన్తో ఓ మూవీ చేస్తోంది. ఇక రీసెంట్గా రెండు సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అందులో నాగచైతన్యతో కలిసి చేస్తున్న తండేల్ ఒకటి. ఇది సీ అండ్ లవ్ బ్యాక్డ్రాప్తో తెరకెక్కుతోంది. త్వరలోనే హిందీలో ఆమిర్ ఖాన్ కొడుకు సినిమాతో అరంగేట్రం ఇవ్వనుంది. సౌత్ లో మోస్ట్ వాంటెంట్ హీరోయిన్లలో సాయిపల్లవి ఒకరు. స్కిన్ షో చేయదు... రొమాంటిక్ సీన్స్ లో నటించదు,మరీ పొట్టి బట్టలు వేసుకోదు..అయినా సరే సాయి పల్లవి క్రేజ్ మాత్రం ఓరేంజ్ లో ఉంటుంది. ఆమె కోసం క్యూ కడుతుంటారు మేకర్స్.. టాలీవుడ్ లో మోస్ట్ వాంటెడ్ బ్యూటీ ఈ భామ. అద్భుత నటన, ఆకట్టుకునే రూపం ఈ చిన్నదాని సొంతం ఒక్కటే పీస్.. హైబ్రీడ్ పిల్ల. సాయి పల్లవి జన్మదినోత్సవ శుభాకాంక్షలు

# సినీ సంగీత గాన ద్రష్ట సునీత ఉప్రద్రష్ట

ఈ వేళలో నీవు ఏం చేస్తు ఉంటావో అనుకుంటూ ఉంటాను ప్రతి నిమిషమూ నేను అన్న పాట తో యువతి యువకుల గుండెను దోచేసింది. దూరాన ఉంటూనే తన రాగజాలంతో ఏదో మాయ చేసింది. వేవేల మైనాల గానం వింటే మనసు ఎగిరే పావురమై గమకాల గగనంలో విహరిస్తుంది. అలసిన మనస్సు సేద తీరటానికి రాగాల తీరం వైపు ఎగిరిపోతే ఎంతో బాగుటుంది కదా! ఆ గొంతు వెండి తెరపై కనిపిస్తుంది. నాయిక భావాలని రాగాలుగా మార్చి సుస్వరంలో పలికిస్తుంది ఆ ముదిత, అమె సినీ సంగీత గాన ద్రష్ట ఉప్రద్రష్ట సునీత. ఉపద్రష్ట నరసింహారావు, సుమతి దంపతులకు గుంటూరులో జన్మించింది. శాస్త్రీయ సంగీతాన్ని లలిత సంగీతాన్ని ఆభ్యసించింది. సాంస్కృతిక వ్యవహారాలు, మంత్రిత్వ (ప్రభుత్వ విభాగం) శాఖ, ఢిల్లీ వారి వద్ద నుండి, జానపద పాటలు కోసం ఢిల్లీలో మొదటి జాతీయ అవార్డు అందుకొంది 1994 సంవత్సరములో లలిత సంగీతం విభాగంలో ఆల్ ఇండియా రేడియో నుండి. జాతీయ స్థాయిలో బహుమతిని గెలుచుకున్నది శశి ప్రీతం సంగీత దర్శకత్వంలో గులాబి సినిమా కోసం సిరివెన్నెల సీతారామశాస్త్రి రచించిన ఈ వేళలో నీవు ఏం చేస్తు ఉంటావు అనే పాట మొదటిసారిగా సినిమాలలో నేపథ్యగాయనిగా ప్రవేశించింది.







శశి ప్రీతం సంగీత దర్శకత్వంలో గులాబి సినిమా కోసం సిరివెన్నెల సీతారామశాస్త్రి రచించిన ఈ వేళలో నీవు ఏం చేస్తు ఉంటావు అనే పాటతో ఈ గాయని గానం గుభాళించింది. టెలివిజన్ చిత్రం అంతరంగాలు కోసం ఉత్తమ నేపథ్య గాయనిగా 1999 సంవత్సరంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నుండి నంది అవార్డును ఆందుకొంది. వెండి తెర నాయికలకు తన గాత్ర దానం చేస్తూ డబ్బింగ్ ఆర్టిస్టుగా ఎన్నో బహుమతులను ఆందు కున్నది, బాపుగారి ప్రశంశలు నాకు ఎంతో విలువైన బహుమతి అని పాడుతా తియ్యగా వేదిక పై తన ప్రతిస్పందన తెలియజేసింది. 1999 సంవత్సరంలో: ఉత్తమ నేపథ్య చిత్ర గాయనిగా 1999 సం.లో వంశీ బర్కిలీ అవార్డు. 2000 సం.లో : భరత ముని అవార్డు. 2002 సం.లో: నంది ఉత్తమ డబ్బింగ్ కళాకారిణులు 2003 సం.లో జయం చిత్రానికి: నంది ఉత్తమ నేపథ్య గాయనీ సం.లో అతడే ఒక సైన్యం – నాపాట తేటతెలుగు పాట అనే పాట. 2004 సం.లో నంది ఉత్తమ డబ్బింగ్ కళాకారిణి ఆనంద్ (కమలినీ ముఖర్జీకి గాత్ర దానం చేసినందుకు) 2005 సం.లో : నంది ఉత్తమ డబ్బింగ్ కళాకారిణి – పోతే పోనీ 2006 : సం.లో .నంది ఉత్తమ నేపథ్య గాయనీ గోదావరి 2011 సం.లో : నంది ఉత్తమ డబ్బింగ్ కళాకారి ణి దూకుడు 2012 : నంది ఉత్తమ డబ్బింగ్ కళాకారిణి – శ్రీరామరాజ్యం (సినిమా) – (నయనతారకి గాత్ర దానం చేసినందుకు) (2010) – ఉత్తమ నేపథ్య గాయనిగా ఫిలింఫేర్ అవార్డు సినిమా పాట ఎం సందేహం లేదు కోసం ఊహలు గుసగుసలాడే కోసం తెలుగు (2014) – ఉత్తమ నేపథ్య గాయనిగా ఫిలింఫేర్ అవార్డు. తనదైన ప్రత్యేక శైలి తో కఠోర సాధనతో ఈ స్థాయికి చేరింది. సుమారు 500 సినిమాలకు డబ్బింగ్ కళాకారిణిగా పనిచేసింది. తమన్నా, అనుష్క, సౌందర్య, జెనీలియా, శ్రీయా సరన్, జ్యోతిక, ఛార్మి, నయనతార, సదా, త్రిష, భూమిక, మీరా జాస్మిన్, లైలా, స్నేహ, సోనాలి బెంద్రే, కమలినీ ముఖర్జీ, కత్రినా కైఫ్ మొదలైన వారికి గాత్రదానం (వాయిస్ ఓవర్) ఇచ్చింది. గాయనిగా గాత్రదాత గా (డబ్బింగ్ ఆర్టిస్ట్) బుల్లి తెరపై అనేక కార్యక్రమాలు నిర్వహించిన ప్రయోక్తగా బుల్లి తెరపై నిర్వహించె పలు కార్యక్రమాల న్యాయనిర్ణేతగా దేశ విదేశాలలో అనేక గాత్ర కచేరిలు, ప్రముఖగాయని గాయకులతో కలిసి సంగీత కార్యక్రమాలలో పాల్గొంటూ తన బహుముఖ ప్రతిభను చాటుతోంది. అవును నిజం ఆ పాటంటె తెలుగు శ్రోత్రలకు ఎంతో ఇష్టం. ఆ పాట ఆ పాట విన్న మరుక్షణం గుర్తించింది తెలుగు సినీ సంగీత లోకం. ఏం సందేహం లేదు అ పాట పదహారణాల తేటతెలుగు పాట తేనెలొలుకు పాట, పూలతోటలకు పరిమళమిచ్చే ఘుమ ఘుమ పాట కన్నతల్లులను నిద్దుర పుచ్చే ఊయల పాట.. దైవాన్ని మేలుకొలిపే దీపధూపాల పాట.. పడుచు గుండె ప్రాంగణాలలో మోగుతున్న పాట.. అందరు మెచ్చే పాట పైరగాలి పాఠశాలలో నేర్చుకున్న పాట.. కోకిలమ్మ కళాశాలలో చదువుకున్న పాట.. ప్రకృాఎతి నేర్పిన పాట. పదాలు సరిగమలతో విన్నపాలు చేస్తుంది. చక్కని ఆకృాతి దాల్చిన పాట మనస్సు గెలిచిన పాట .మన మోడ్రన్ మెలోడి కోయిలమ్మ పాట. సునీత ఉపద్రష్ట ఇంకా ఇంకా మీ పేరు ప్రతిష్టలు పెరగాలని సూర్యచిత్ర జన్మదిన శుభాకాంక్షలు.





– శ్రీధర్ వాడవల్లి

సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 10 మే 2024

# కల్కి 2898.. ఇసుకను చూసి కాపీ అంటే ఎలా?

ఇండియన్ మైథాలజీ బేస్ చేసుకొని సిల్వర్ స్క్రీన్ పై విజువల్ వండర్ గా రాబోతున్న చిత్రం కల్కి 2898ఏడీ. ఇది ఇండియన్ ఫస్ట్ ఫ్యూచరిస్టిక్ మూవీ కావడం విశేషం. నాగ్ అశ్విన్ విజన్ నుంచి ఈ మూవీ దృశ్యాశ్వరూపంగా మారబోతోంది. దేశ వ్యాప్తంగా ప్రజలు కల్కి 2898ఏడీ చిత్రాన్ని చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కంప్లీట్ ఫిక్షనల్ కథాంశం అయిన భగవంతుడితో కనెక్ట్ అయ్యి ఉండే సబ్జెక్టు కావడంతో సినీ ప్రేమికులు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు.




ఇదిలా ఉంటే ఈ సినిమా టైటిల్ టీజర్ రిలీజ్ అయినప్పుడు హాలీవుడ్ రేంజ్ లో ఉందనే టాక్ వచ్చింది. విజువలైజేషన్ అద్భుతంగా ఉండబోతోందని అందరూ నమ్మారు. అయితే కొందరు పనిగట్టుకొని ఈ సినిమాని హాలీవుడ్ మూవీ డ్యూన్ తో పోల్చి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. 2021లో హాలీవుడ్ లో రిలీజ్ అయినా డ్యూన్ మూవీ ఫ్యూచరిస్టిక్ కాన్సెప్ట్ తోనే తెరకెక్కింది. దానికి సీక్వెల్ ఈ ఏడాది విడుదలైంది. అయితే ఈ సినిమా 20 వేల సంవత్సరాల తర్వాత భూమిపై సజీవంగా ఉన్న కొంతమంది వారి ఉనికిని కాపాడుకోవడం ఎలాంటి పోరాటం చేసారు అనేది చూపించారు. ఆ సినిమా కోసం కొత్త వాతావరణం సృాఎష్టించారు. కల్కి సినిమా కోసం నాగ్ అశ్విన్ కొత్త వాతావరణం సృాష్టించాడు. ఈ మూవీ 800 ఏళ్ళ తర్వాత జరిగే కథగా చూపించబోతున్నారు. రెండింటి మధ్య విజువల్ పరంగా కొన్ని సిమిలారిటీస్ ఉండేసరికి డ్యూన్ మూవీతో కంపారిజన్ చేయడం మొదలు పెట్టారు. అయితే ఈ విషయంలో దర్శకుడు నాగ్ అశ్విన్ తనదైన శైలిలో ఒక క్లారిటీ ఇచ్చాడు. ఈ సినిమాలో కూడా కాస్త ఇసుకను చూసి అలా భావించి ఉండవచ్చు. అలాగే ఈ తరహాలో పోల్చడం కొత్తేమి కాదు.. గతంలో కూడా చాలాసార్లు ఇతర సినిమాలతో పోల్చారు అని నాగ్ అశ్విన్ నవ్వుతూ సమాధానం ఇచ్చారు. రీసెంట్ గా చిత్ర యూనిట్ రిలీజ్ డేట్ ఎనౌన్స్ చేస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు. ఈ పోస్టర్ లో కల్కిగా ప్రభాస్, అశ్వద్ధామగా అమితాబచ్చన్, దీపికా పదుకునే పాత్రలని హైలైట్ చేశారు. ఈ పోస్టర్ బ్యాగ్రౌండ్ అంతా కూడా మైథాలజీకి కనెక్ట్ అయ్యే సింబల్ ని రిప్రజెంట్ చేశారు. అయితే ఈ పోస్టర్ ని డ్యూన్ పోస్టర్ తో పోల్చి సోషల్ మీడియాలో ప్రభాస్ యాంటీ ఫ్యాన్స్ ట్రోల్ చేస్తున్నారు. అలాగే రెండు సినిమాల టైమ్ లైన్, అలాగే రెండు సినిమాల కాన్సెప్ట్ పూర్తిగా డిఫరెంట్ అనే విషయం తెలుసుకోవాలని మరికొందరు సినీ విశ్లేషకులు సలహా ఇస్తున్నారు. ఇండియన్ మైథాలజీలో ఉండే అద్భుతమైన కథని నాగ్ అశ్విన్ అంతే అద్భుతంగా ప్రాణం పోసి కల్కి2898ఏడీలా తీసుకొస్తున్నాడని చెబుతున్నారు. మరి ఈ సినిమా రిజల్ట్ కామెంట్స్ చేసే వారికి ఎలాంటి కౌంటర్ ఇస్తుందో చూడాలి.

# ఎగ్ ఫ్రీజింగ్ ట్రై చేసిన మెహ్రీన్

హీరోయిన్ మెహరీన్ పిర్జాదా పెళ్లి కాకుండానే తల్లి అవుతుందా? ఇప్పటికే అందుకు సంబంధించిన ప్రాసస్ అంతా పూర్తి చేసిందా? అంటే అవుననే తెలుస్తోంది. తాజాగా మెహరీన్ ఎగ్ ఫ్రీజింగ్ చేసుకున్నట్లు ప్రకటించింది. 'రెండేళ్ల నుంచి ఎగ్ ఫ్రీజింగ్ కోసం ప్రయత్నిస్తున్నా. అది ఇప్పటికీ పూర్తయింది. ఈ విషయం మీడియాకి చెప్పాలా? లేదా? అని చాలా ఆలోచించా కానీ కొంత మంది మహిళలు కోసం ఈ విషయం బహిర్గతం చేస్తున్నా అని వెల్లడించింది. ఎగ్ ఫ్రీజింగ్ అంటే ఆరోగ్యకరమైన అండాలను భద్రపరుచుకుని కావాలనుకున్నప్పుడు పిల్లల్ని కనే వెసులుబాటు ఉండటం.




మెహరీన్ ముందుగానే ఎగ్ ఫ్రీజింగ్ చేసుకుని జాగ్రత్త పడుతుంది. ప్రస్తుతం మెహరీన్ వయసు 28 ఏళ్లు. ఒక అమ్మడి జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. 'కృాఎష్ణగాడి వీర్రపేమ గాథ'తో టాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చింది. అటుపై 'మహానుభావుడు'..'రాజా ది గ్రేట్' చిత్రాలతో వరుస విజయాలు అందుకుంది. అటుపై మూడు నాలుగేళ్ల పాటు వెనక్కి తిరిగి చూడకుండా కెరీర్ సాగిపోయింది. ఇన్నాళ్ళకు అలాంటి కథతో విజయ్ 'ఎఫ్-2'..'ఎఫ్ 3' తోనూ మంచి విజయాలు అందుకుంది. కానీ అమ్మడికి అటుపై ఒక్కసారిగా అవకాశాలు లేకుండా పోయాయి. 'ఎఫ్ -3' తర్వాత ఇంతవరకూ తెలుగు సినిమా చేయలేదు. ఆ సినిమా రిలీజ్ అయి రెండేళ్లు అవుతుంది. హిందీ..తమిళ్ లో కూడా సినిమాలు చేసింది. అక్కడ కూడా అవకాశాలు రాలేదు. ప్రస్తుతం ఛాన్సుల కోసం వెయిట్ చేస్తోంది. ఇక అమ్మడు కరోనా సమయంలో ప్రేమలో పడటం..ఆ బంధం ఎంగేజ్ మెంట్ వరకూ దారి తీసిన విషయం తెలిసిందే. కానీ అనూహ్యంగా ఆ బంధం ఎంగేజ్ మెంట్ తర్వాత వీగిపోయింది. అటుపై మరోకరితోనూ ప్రేమలో పడినట్లు ప్రచారం సాగింది. అదే సమయంలో సినిమాలతోనూ బిజీ అయింది. దీంతో లవ్ మ్యాటర్ పక్క దారి పట్టింది. ప్రస్తుతం సీరియస్ గా అవకాశాల కోసం ప్రయత్నిస్తుంది. మరి ఆ ఛాన్స్ ఎవరు ఇస్తారో చూడాలి. సోషల్ మీడియా ద్వారా అభిమానలకు మాత్రం నిత్యం టచ్ లోనే ఉంటుంది. ఎప్పటికప్పుడు కొత్త ఫోటోలతో నెట్టింట హల్చల్ చేస్తుంది. అయితే ఈ మధ్య కాలంలో ఆ యాక్టివిటీ కూడా కాస్త నెమ్మదించింది.

సూర్య చిత్ర
శుక్రవారం 10 మే 2024

# ఈ వారం ఓటీటీ, థియేటర్ రిలీజ్‌లు




## పాపం.. పాత వారం

**కారణాలేమైనా.. సినిమాలు ప్రేక్షకులకు దూరమయ్యాయి. తాజాగా గత శుక్రవారం నాలుగు సినిమాలు విడుదలయ్యాయి, అందులో 'ప్రసన్న వదనం' సినిమాకి కొంచెం పాజిటివ్ టాక్ వచ్చినా, సినిమా చూడటానికి ప్రేక్షకులు రావటం లేదు. ఎన్నికల హడావిడి, ఎండలు, ఐపీఎల్ కారణం అని అంటున్నారు. ఇంతకీ ఒక్క సినిమా ఒక్క ఆట అయినా హౌస్ ఫుల్ అయిందా అంటే ఇప్పటిదాకా ఆ టాకే లేదు. నాలుగైదు వారాల కింద విడుదలైన 'టిల్లు స్క్వేర్' సినిమాకి వచ్చినట్టుగా ఈమధ్య కాలంలో ఏ సినిమాకి ప్రేక్షకులు రాలేదు. 'టిల్లు స్క్వేర్' పెద్ద విజయం సాధించింది. ఆ తరువాత వరసగా సినిమాలు విడుదలవుతున్నాయి కానీ ఏ సినిమా కూడా బాక్స్ ఆఫీస్ దగ్గర విజయం సాధించటం లేదు. విజయం మాట అటుంచితే, కనీసం ఒక్క సినిమా కూడా హౌస్ ఫుల్ బోర్డు కూడా పెట్టలేదంటే, సినిమాలు బాక్స్ ఆఫీస్ దగ్గర ఎటువంటి ప్రభావం చూపిస్తున్నాయి అర్థం చేసుకోవచ్చు.**

గత శుక్రవారం నాలుగు సినిమాలు విడుదలయ్యాయి. అందులో అల్లరి నరేష్, ఫరియా అబ్దుల్లా జంటగా నటిం చిన 'ఆ ఒక్కటి అడక్కు'. మల్లిక్ అంకం దర్శకుడు ఈ సినిమాకి. ఈ సినిమా ఒక మంచి సామజిక సమస్యని తీసుకొని చేసింది, కానీ దర్శకుడు ఆ సమస్యని వెండితెరపై సరిగ్గా ఆవిష్కరించలేకపో యాడు అని విశ్లేషకులు అభిప్రాయ పడ్డారు. ఈ సినిమా మొదటి రోజు ఎటువంటి ఓపెనింగ్స్ రాబట్టలేకపో యింది, కానీ రెండోరోజు కలెక్షన్స్ కొంచెం పరవాలేదు అన్నారు. ఆదివారం కూడా కలెక్షన్స్ అంతంత మాత్రంగానే వున్న ఈ సినిమా నడవటం చాలా కష్టం అని చెవుతున్నారు ట్రేడ్ అనలిస్ట్స్.

ఇక సుహాస్, రాశి సింగ్, పాయల్ రాధాకృష్ణ నటించిన 'ప్రసన్నవదనం' సినిమాకి మంచి విశ్లేషణలు వచ్చాయి కానీ, ఈ సినిమాని చూడటానికైతే మాత్రం ప్రేక్షకులు కరువయ్యారు. సుకుమార్ దగ్గర పని చేసిన వైకె అర్జున్ ఈ చిత్రానికి దర్శకుడు. ఎన్నికల ప్రచార హడావిడిలో ప్రజలు ఉన్నందున, తరువాత ఐపీఎల్ మ్యాచులు, దానికితోడు ఎండలు ఇలా అన్నీ ఇదే సమ యంలో ఉండటంతో, ఈ సినిమా బాగుంది అన్నా కూడా ఎవరూ చూడటం లేదు. ఇక 'బాక్' సినిమా పరిస్థితి కూడా అంతే. మిగతా సినిమాలతో పోలిస్తే, ఈ సినిమా శని, ఆదివారాలు కలెక్షన్స్ కొంచెం పరవాలేదు. కానీ ఆ కలెక్షన్స్ అసలు సరిపోవు అని చెవుతున్నారు. అందుకని ఈ సినిమా కూడా బాక్స్ ఆఫీస్ దగ్గర బోర్లా పడినట్టే కనిపిస్తోంది. ఎక్కడ కూడా హౌస్ ఫుల్ బోర్డు మాత్రం కనిపించలేదు ఈ సినిమాకి కూడా. సుందర్ సి దర్శకుడు, కథానాయకుడు ఈ సినిమాకి. ఇందులో తమన్నా, రాశి ఖన్నా కథానాయికలు. ఇంకొక సినిమా 'శబరి' అసలు విడుదలైనట్టు కూడా ప్రేక్షకులకి తెలీదు. ఇలా నాలుగు సినిమాలు విడుదలై, ఈ వారం కూడా బాక్స్ ఆఫీస్ దగ్గర ఎటువంటి ప్రభావం చూపించలేక పోయాయి. ఈ రాబోయే శుక్రవారం కూడా కొన్ని సినిమాలు విడుదలకు వున్నాయి. అయితే ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో మే 13న ఎన్నికలు జరుగుతు న్నాయి, కాబట్టి అంతవరకు బాక్స్ ఆఫీస్ బోసి పోవాల్సిందే అని అంటున్నారు. ఆ తరువాత విడుదలయ్యే సినిమాలు ఎలా వుంటాయో చూడాలి మరి.








# గుణసుందరి







చిత్ర విశేషాలు

★ దీనికి స్క్రీన్ప్లే కేవి రెడ్డి, కే కామేశ్వరరావులు అందించారు. దర్శక నిర్మాత కేవి రెడ్డి గారైనా కమలాకర కామేశ్వరరావు, డి.బి.జి తిలక్లు ఈ చిత్రానికి దర్శకులుగా పనిచేసారు

★ కథను, మాటలు, పాటలను అందించినది పింగళి నాగేంద్రరావు

★ ప్రొడక్షన్, పంపిణీ, నిర్మాణం వాహినీ సంస్థ

★ కళాదర్శకుడు, కెమేరా మార్కస్ బార్ట్లే

★ సంగీత దర్శకుడు ఓగిరాల రామచంద్రరావు

★ నేపథ్య గాయకులు పి.లీల, ఘంటసాల, టి.జి.కమలాదేవి, టి.కనకం, పి.కృష్ణమూర్తి

★ నృత్యాలు పసుమర్తి కృష్ణమూర్తి

★ కళా దర్శకుడు కె.నాగేశ్వరరావు

పాత్రధారులు

★ ఉగ్రసేన మహారాజు డాక్టర్ గోవిందరాజు సుబ్బారావు

★ రూప సుందరి శాంతకుమారి

★ హేమ సుందరి మాలతి

★ గుణసుందరి జూనియర్ శ్రీరంజని

★ హరమతి గోబేరు సుబ్బారావు

★ కాలమతి రేలంగి

★ దైవాధీనం కస్తూరి శివరావు

★ వీరసేన యువరాజు వి శివరాం

★ పార్వతీ దేవి టి జి కమలాదేవి

★ మొదటి యక్షిణి హేమలత

★ రెండో యక్షిణి కనకం

★ మూడో యక్షిణి లక్ష్మీరాజ్యం

★ సింగారి సీత

★ శివుడు జంధ్యాల గౌరీపతిశాస్త్రి

చిత్ర కథ

ఈ కథ పార్వతీ పరమేశ్వరులు విహారం చేస్తూ వెళుతుండగా మొదలౌతుంది. ఒక యువతి ఏడుస్తూ దేవిని ప్రార్ధిస్తూ ఉండటం ఆమె ప్రక్కన ఒక ఎలుగు బంటి కూర్చొని ఉండటం చూసి పార్వతి ఆమె కథ వివరించమని పరమేశ్వరుని వేడుకొంటుంది. ఆయన ఆ కథను వివరిస్తూ ఉంటాడు.

ధారానగరాన్ని పరిపాలించే రాజు ఉగ్రసేనునికి హేమసుం దరి, రూపసుందరి మరియు గుణసుందరి అనే ముగ్గురు కుమార్తెలు. గుణసుందరి (శ్రీరంజని)కి జన్మనిస్తూ ఆమె తల్లి చనిపోవడంతో రాజు మళ్ళీ వివాహం తలపెట్టక ముగ్గురు కుమార్తెలనూ అల్లారు ముద్దుగా పెంచుతుంటాడు. ముగ్గురు కుమార్తెలూ యవ్వనవతులైనాక ప్రజలకు పరిచయం చేసేందుకు సభకు తీసుకొస్తాడు. అక్కడ వారిని తనగురించి చెప్పమన్నపుడు పెద్దకుమార్తెలు తండ్రిని తాము అందరికంటె ఎక్కువగా ప్రేమిస్తామని, గౌరవిస్తామని చెపుతారు. గుణసుందరి తాను తండ్రిపై గౌరవం అభిమానం ఉన్నాయని కాని తను తన భర్తనే అందరి కంటే అధికంగా ప్రేమించాలని చెవుతుంది. దానితో కోపం వచ్చిన రాజు నీ భర్త ఎవరైనా ప్రేమిస్తావా అని అడుగుతాడు. ప్రేమిస్తానని చెప్పటంతో రాజ్యంలోని కుంటీ, గుడ్డీ, మూగ, చెవిటి వాళ్ళనందరినీ తెప్పించి వారిలో అన్ని అవలక్షణాలు కల ఒక ముసలి(కస్తూరి శివరావు)ని ఇచ్చి ఆమెకు వివాహం జరువుతాడు. అదే మూహూర్తంలో ఆమె అక్కలకు తన మేనళ్ళుళ్ళతో వివాహం జరువుతాడు.

తదనంతరం ఒకానొక సంధర్భంలో ఆ ముదుసలి వినికిడి వాక్కు బాగా ఉన్నవాడని తెలియడం, అతడు తన మేనళ్ళుళ్ళతో వాదనలకు దిగ టం చూసిన రాజు వాళ్ళ ఉనికి సహించలేనివాడై ఇంటినుండి పొమ్మంటాడు. అ సందర్భంలో ముసలివానిని కొట్టబోయి పట్టు తప్పి మెట్ల పైనుండి పడి కాలుకు బలమైన గాయాలు తగులుతాయి. గుణసుందరి భర్తకు జరిగిన అవమానంతో అతడితో కలసి అతడి పల్లెకు వచ్చేస్తుంది. భర్తతో కలసి సామాన్యజీవితం గడు వుతూ ఉంటుంది. ఒకరోజు నీటికై చెరువుకు వెళ్ళిన ఆమెను ఒక యువకుడు వెంబడించి ఆమెను వివాహం చేసుకొంటానని చెవుతూ చేయి పట్టుకొంటాడు. ఆమె అతడిని చెంబుతో నుదుటిపై కొడుతుంది. ఇంటికి వచ్చి భర్తతో జరిగింది చెవుతుంది. తరువాత భర్త నుదుటన కూడా గాయం ఉండటం చూస్తుంది. ఒకనాడు భర్త ఆమె ఎప్పుడూ చదువుతుండే పతివ్రతల వుస్తకంలో ఆమె కథను రాసి ఆమెను వెంటాడిన యువకుని బొమ్మ వేస్తాడు. అది చూసి ఆమె ఆశ్చర్య పోయి మీరు సామాన్యులు కాదు, మారురూపాన ఉన్న ఎవరో గొప్పవారు, నన్ను పరిక్షించక నిజం చెప్పమని కోరుతుంది. అతడు చెరువు దగ్గర వెంటాడిన తన నిజరూపంలో ఆమెకు కనిపిస్తాడు. తన పేరు వీరశేనుడని తను ఒక రాకుమారుడనని చెప్పి తను తన గురువు కారణంగా శాపానైకి గురియైన వైనం చెప్పి, దానిని భార్యకు తప్ప పరులు ఎవరికీ తెలియనివ్వరాదని తెలిసిన క్షణం తాను ఎలుగుబంటిగా మారిపోతానని ఎవరికీ తెలియనివ్వనని మాట తీసుకొం టాడు. గుణ సుందరి ఇంటినుండి వెళ్ళిన కొద్ది కాలానికి ఆమె తండ్రి కాలు గాయాలు పెద్దవై అధిక బాధ పడుతుంటాడు. కూతుళ్ళు అతడికి సేవచేయక సూటి పోటి మాటలని తమ భర్తల సహాయంతో తండ్రి కాలు తీసేయించే ప్రయ త్నం చేస్తారు. కూతుళ్ళ గురించి నిజం తెలిసి భయపడిన రాజు మంత్రికి చెప్పి తన కాలు బాగుచేయించే మార్గం చూడమంటాడు. అంజనం ద్వారా మహేంద్ర మణి తెచ్చి తాకిస్తే తగ్గుతుందని చెవుతారు పండితులు. అది తెచ్చిన వారికి తనరాజ్యాన్ని ఇస్తానని ప్రకటించమంటాడు రాజు. తండ్రి అనారోగ్యం గురించి తెలిసిన గుణసుందరి తన భర్తను ఆ మణిని తీసుకొచ్చి తన తండ్రి అనారో గ్యాన్ని తొలగించమని వేడుకొంటుంది. వీరశేనుడు ముసలి రూవునే మణి కోసం బయలుదేరుతాడు. ఇటు రాజు పెద్ద అళ్ళుళ్ళు కూడా బయలుదేరుతారు.

వీరశేనుడు మణి సాధనలో తన తెలివితేటలతో దారిలో ఎదురైన ఆపదలను గట్టెక్కి, అక్కడ ఉన్న యక్షిణులను గెలిచి తన తోడళ్ళుళ్ళతో పాటు అక్కడకు చేరుకొని అక్కడ యక్షిణి ద్వారా మంత్రం నేర్చి మహేంద్రమణిని సాధిస్తాడు. అందరూ తిరిగి వస్తుండగా ఒక రాత్ర నిద్రిస్తున్న వీరశేనుడి తలపై మోది అతడిని బావిలో తోసి మణి తీసుకొని పారిపోతారు అతడి తోడళ్ళుళ్ళు ఇద్దరూ. ఇక్కడ పల్లెనుండి గుణసుందరి రాజును వెళ్ళి చూసేందుకు వెళ్ళగా ఆమె అక్కలు ఆమెను అవమానించి ఆమె భర్త గురించి అవమానంగా మాట్లాడటంతో ఆవేశంలో నిజం చెప్పేస్తుంది. అక్కడ బావిలో వీరశేనుడు బల్లూకంగా మారిపోతాడు. మణిని తీసుకొని వచ్చిన రాజు అళ్ళుళ్ళు దాని మంత్రం గాయాలను మాన్పలేకపోతారు. బల్లూకంగా మారిన వీరశేనుడు జనాలు తరుముతుంటే పల్లెకు వస్తాడు. గుణ జనాలనుండి కాపాడి తన ఇంటికి తీసుకుపోయి క్షమించమని ఆవేశంలో చెప్పేసానని ఏడుస్తూ దేవిని ప్రార్ధిస్తుంది. పార్వతీ పరమేశ్వరులు ఆమె ప్రార్ధనకు మెచ్చి కోయరూపాలలో ఆమెను, బల్లూకాన్ని వెంటబెట్టుకొని రాజు దగ్గరకు వచ్చి వీరశేనునికి పూర్వరూపం ఇచ్చి అతడి గురించి అందరికీ వివరిమ్చి గుణసుందరి పాతివ్రత్యకారణంగానే తాము మెచ్చి భువికి వచ్చామని చెప్పి నిజరూపాలతో అందరికీ ధర్శనమిచ్చి అదృశ్యమవుతారు.







పాటలు

1. అదియే ఎదురై వచ్చేదాకా పదరా ముందుకు పడిపోదాం రేలంగి, పసుమర్తి కృష్ణమూర్తి

2. అమ్మా మహాలక్ష్మి దయచేయవమ్మా మమ్ము మా పల్లే పాలింపవమ్మా ఘంటసాల వెంకటేశ్వరరావు

3. ఈ వనిలో కోయిలనై కోయిల పాడే గానమునై గానము కోరే టి.జి. కమలాదేవి

4. ఉపకార గుణాలయవై ఉన్నావు కదే మాతా అపరాధములన్ని మరచి పి. లీల

5. ఒహారే ఒహారే ఓ ఒహారే బ్రహ్మదేవుడా నీవెంత వంతకారివయ్యా కస్తూరి శివరావు

6. ఓ మాతా రావా నా మొరవినవా నీవు వినా దక్కెవరే ఓ రాజరాజేశ్వరి పి. లీల

7. ఓ ఓహొ చారుశీల లేజవరాలా సొగసు భళా వి. శివరాం

8. కలకలా ఆ కోకిలేమో పలుకరించె వింటివా కె.మాలతి, శాంతకుమారి

9. కల్పగమ తల్లివై ఘనత వెలసిన గౌరి కల్యాణ హారతిని పి.లీల

10. చల్లని దొరవోయ్ ఓ చందమామా కె.మాలతి, శాంతకుమారి

11. చిటి తాళం వేసినంటే చిట్టంటుడు చేసినంటే కస్తూరి శివరావు, పి.లీల

12. శ్రీతులసి ప్రియతులసి జయమునీయవే జయమునీయవే పి. లీల

13. హరహరహర ఢమరుక నాదం తెలుసుకోండయా టి.జి. కమలాదేవి బృాందం

ఈ వారం సూర్యచిత్ర కథానాయిక

# శ్రీలీల స్టార్ తిరిగింది?



శ్రీలీల.. ప్రస్తుతం టాలీవుడ్ యంగ్ అండ్ టాప్ హీరోయిన్. కొద్దిరోజులుగా ఆమెకు ఎందుకోగాని అదృష్టం కలిసి రావడంలేదు. గత ఏడాది 4 సినిమాలు రిలీజైతే.. భగవంత్ కేసరి మినహా మిగిలిన మూడు చిత్రాలు డిజాస్టర్గా నిలిచాయి. సినీ పరిశ్రమలో ఏ స్టార్స్ ఎప్పుడు వెలుగుతారో..ఏ స్టార్స్ కు ఎప్పుడు పరిస్థితులు తిరగబడతాయో చెప్పలేము. ఓ శుక్రవారం ఓవర్ నైట్ అప్పటిదాకా ఆ వీధిలో కూడా పెద్దగా తెలియనివారు ప్రపంచానికి పరిచయమై స్టార్స్ గా వెలగటం మొదలవుతుంది. అందుకు ఉదాహరణగా శ్రీలీల ను చెప్పచ్చు. ఆమె నక్క తోకను తొక్కి వచ్చినట్టుంది అంటూంటారు దర్శక,నిర్మాతలు.

రాఘవేంద్రరావు పర్యవేక్షణలో వచ్చిన పెళ్ళి సంద్యా సినిమాతో సినీరంగం లోకి ఎంట్రీ ఇచ్చిన శ్రీలీలకు మొదటి సినిమాతోనే యూత్లో విపరీత మైన క్రేజ్ వచ్చింది. గతేడాది దసరాకు రిలీజైన ఈ చిత్రం యావరేజ్ టాక్ తెచ్చుకుంది. కానీ రిలీజ్కు ముందు హైప్ తెచ్చిన పాటలు.. రిలీజ్ తర్వాత శ్రీలీల అందాల ఆరబోతకు యూత్ థియేటర్లకు బాగా నే వెళ్లారు. కేవలం శ్రీలీల గురించే ఈ సినిమా ఆడిందంటే అతిశయోక్తి కాదు. నటనకు పెద్దగా ఆస్కారం లేకపోయినా తన గ్లామర్ షోతో యూత్ను ఆకట్టుకుంది. ఆ తర్వాత వరస సినిమాలు చేసింది. లాస్ట్ ఇయిర్ ధమాకా సినిమా కూడా అంతే. ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్ళు సాధించింది. ఈ సినిమాలో కొత్తదనం ఏమి లేకపోయినా రవితేజ కామెడీ, శ్రీలీల గ్లామర్ షోతో లాగేసింది. అలాగే ధమాకాలో పర్ఫార్మెన్స్ పరంగా హీరోయిన్ శ్రీలీల పాత్రకు అంతగా స్కోప్ లేదు. దాంతో నటనకు పెద్దగా పని చెప్పే అవసరం రాలేదు. కానీ ఉన్నంతలో బాగానే దుమ్ము రేపింది. ముఖ్యంగా శ్రీలీల తన డ్యాన్సుతో అదర గొట్టింది. రవితేజ పర్ఫార్మెన్స్కు ఏ మాత్రం తగ్గకుండా డాన్సో రెచ్చిపోయింది. నిజానికి ఈ సినిమా సక్సెస్లో సగం క్రెడిట్ ఈమెకే దక్కు తుంది. రీసెంట్గా ఓ స్టార్ హీరో సినిమాలో శ్రీలీలతో ఐటెం సాంగ్ చేయించాలని మేకర్స్ భావించారు. ఇదే విషయమై శ్రీలీలను సంప్ర దించి భారీ మొత్తంలో రెమ్యునరేషన్ కూడా ఆఫర్ చేశారు. కానీ ప్రస్తుతం సినిమాల్లో ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న తరుణంలో ఐటెం సాంగ్స్ చేయడం శ్రీలీలకు ఇష్టం లేదని తెలుస్తోంది. అందుకే కోట్లు ఇచ్చినా సరే ఐటెం సాంగ్స్ చేయనని శ్రీలీల చెప్పేసిందట. గతంలో పుష్ప 2 సినిమాలోనూ ఐటెం సాంగ్ కోసం అడిగితే రిజెక్ట్ చేసిన సంగతి తెలిసిందే.



# పాము పొర దుస్తుల్లో

పెళ్లి తర్వాత శ్రీయ శరణ్ చెలరేగుతున్న సంగతి తెలిసిందే. భర్త ఆండ్రూ కోశ్చీవ్ తో కలిసి ముంబైలో ఈ బ్యూటీ నివశిస్తోంది. అదే క్రమంలో హిందీ పరిశ్రమతో పాటు సౌత్ లో తన నటనా కెరీర్ ని రీలాంచ్ చేసింది. ఇంతలోనే స్టన్నర్ అనిపించే వరుస ఫోటోషూట్లతో శ్రీయ విరుచుకుపడుతోంది. శ్రీయ శరణ్ ఇంతకుముందే శాటిన్ చీరలో మంత్రముగ్దులను చేసే లుక్తో ప్రత్యక్షమైంది. శాటిన్ సిల్క్ చీరలో అందాల ఆరబోసిన ఈ లుక్ కి అద్భుత స్పందన లభించింది. ఇంతలోనే ఇప్పుడు మరో కొత్త లుక్ తో ప్రత్యక్షమైంది. శ్రీయ పర్ఫెక్ట్ థై స్లిట్ డిజైనర్ ఫ్రాక్ ని ధరించి ఒంటికాలిపై ఇచ్చిన ఫోజ్ ఇప్పుడు అంతర్జాలాన్ని షేక్ చేస్తోంది. శ్రీయ ఫోజ్ చూడగానే.. ఆ డిజైనర్ డ్రెస్ ని తీర్చిదిద్దిన వైనం పరిశీలించగానే.. ఇది ఒక పాము పొరను విడిచే దృశ్యంలా ఎంతో మనోహరంగా కనిపిస్తోంది.

శ్రీయా శరణ్ తన ఇన్స్టాగ్రామ్ లో ఈ ఫోటోలను షేర్ చేసింది. శ్రీయాశరన్ 2001లో తెలుగు సినిమా ఇష్టంతో తన నటనా జీవితాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత 2003లో విజయ భాస్కర్ దర్శకత్వం వహించిన తుజే మేరీ కసమ్తో బాలీవుడ్లోకి అడుగుపెట్టింది. ఈ చిత్రంలో జెనీలియా డిసౌజా – రితేష్ దేశ్ముఖ్లతో కలిసి సహాయక పాత్రలో నటించింది. శ్రీయ ఇటీవల షోటైమ్ పేరుతో డిస్నీ ప్లస్ హాట్స్టార్ సిరీస్లో కనిపించింది. సుమిత్ రాయ్ దీనికి సృష్టికర్త .. అర్చిత్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ వెబ్ సిరీస్లో నసీరుద్దీన్ షా, ఇమ్రాన్ హష్మి, మహిమా మక్వానా, మౌని రాయ్, రాజీవ్ ఖండేల్వాల్, శ్రీయా సరన్, విశాల్ వశిష్ఠ్ తారాగణం. ధర్మాటిక్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్పై కరణ్ జోహార్, అపూర్వ మెహతా, సోమెన్ మిశ్రా, మిహిర్ దేశాయ్ నిర్మించారు. ఈ సిరీస్ మార్చి 8న డిస్నీ ప్లస్ హాట్స్టార్లో ప్రదర్శితమైంది. శ్రీయా శరణ్ తదుపరి దృశ్యం 3, నరగాసూరన్ చిత్రాల్లో నటిస్తోంది.

# 20 ఏళ్ల ప్రయాణం... ఎక్కడా తగ్గేదేలే?

కొలతేసి కథను ఎంచుకుని కమర్షియల్ ఫార్ములాను ఖచ్చితంగా సినిమాలో పెట్టి గురి తప్పని అకర్షణ దర్శకత్వ ప్రతిభతో తగ్గేదే లేదు అని తెలుగు సినీ పరిశ్రమలో మేటి దర్శకునిగా నిలిచిన సుకుమార్ 2004 మే 7న సినీ పరిశ్రమలోకి వచ్చి న లెక్కల మాస్టర్ ఎలాంటి లెక్కలు వేసుకోకుండా సినిమాతోనే తన జీవితం అంటూ ఆయన ప్రయాణిస్తూ తనతో చాలామందిని ముందుకు తీసుకెళ్తూ నేటితో 20 ఏళ్ళ ప్రయాణం కొనసాగించారు. మొదటి సినిమాతోనే నంది అవార్డు గెలుచుకున్న సుకుమార్ సినిమాలు తీయడం మాత్రమే కాదు ట్యాలెంట్, ప్యాషన్, కష్టపడే తత్త్వం ఉన్న చాలా మందికి సపోర్ట్ చేయడానికి నిర్మాతగా మారారు.



అల్లు అర్జున్ హీరోగా, అను మెహతా హీరోయిన్ గా, శివ బాలాజీ, రాజన్ దేవ్, సునీల్, వేణు మాధవ్.. పలువురు ముఖ్య పాత్రలతో ఆర్య సినిమా తెరకెక్కినది. దేవిశ్రీ ప్రసాద్ అద్భుతమైన సంగీతంతో లైఫ్ టైం గుర్తుండిపోయే పాటలు ఇచ్చాడు. ఇప్పటికి ఫీల్ మై లవ్ అంటూ ఆర్య సాంగ్స్ పాడుకుంటూనే ఉంటాము. ఆర్య సినిమాకు నాలుగు నంది అవార్డులతో పాటు ఎన్నో అవార్డులు వచ్చాయి. 7 మే 2004లో ఆర్య సినిమా రిలీజయింది. సుకుమార్.. టాలీవుడ్ టాప్ డైరెక్టర్స్‌లో ఒకరు. క్యూట్ లవ్ స్టోరీలతో లవ్‌లో పడేలా చేయ గలరు. లాజిక్ సినిమాలతో వావ్ అనిపించగలరు. మాస్ కమర్షియల్ సినిమాలతో అదరగొట్టేసాడు అనిపించగలరు. లెక్కలు, ఫిజిక్స్ చెప్తూ మాస్టర్ లా ఎంతోమంది స్టూడెంట్స్ ని లైన్లో పెట్టిన సుక్కు మాస్టర్ డైరెక్టర్ గా మారి ఎంతోమంది హీరోలకు లైఫ్ ఇచ్చారు. ఆర్య సినిమాతో అల్లు అర్జున్ ని కొత్తగా పరిచయం చేసి జనాలకు ఒక కొత్త ఫీల్ గుడ్ లవ్ స్టోరీ చూపించి ఫీల్ మై లవ్ అనేలా చేసాడు. యూత్ అంతా సుకుమార్ లవ్ స్టోరీకి ఫిదా అయిపోయారు, ఆర్యతో అల్లు అర్జున్ స్టార్ అయిపోయాడు. జగడం కమర్షియల్‌గా సక్సెస్ అవ్వకపోయినా ఆ టేకింగ్‌కి రాజ మౌళి సైతం ఆశ్చర్యపోయి అభినందించారు. ఎంతోమంది యూత్ కి జగడం లో రామ్ క్యారెక్టర్ నచ్చింది. ఆర్య 2 అంటూ మరో కొత్త లవ్ స్టోరీని ఫీల్ అయ్యేలా చేసాడు. ఇక 100 % లవ్ అంటూ ప్రేక్షకులకు తన వంద శాతం ప్రేమను ఇచ్చాడు. 1 నేనొక్కడ్నే అంటూ సరికొత్త ప్రయోగం చేసి అందర్నీ ఆశ్చర్యపరిచాడు సుక్కు మాస్టర్. నాన్నకు ప్రేమతో సినిమాతో ఎన్టీఆర్ కి ఒక సరికొత్త లుక్ ఇచ్చి ఫ్యాన్స్ ని ఇంప్రెస్ చేయడమే కాక తన లాజిక్స్ తో సినిమాని అదరగొట్టేసారు. ప్రతి కొడుకు నాన్నకు ప్రేమతో అని పాడేలా చేసారు. రంగస్థలం సినిమాతో ఒక్కసారిగా తనలోని మాస్ విశ్వరూపం చూపించారు. రామ్ చరణ్ కెరీర్ లో బెస్ట్ సినిమాగా రంగస్థలం నిలిచిపోయింది. సుకుమార్ ఇక మాస్ మొదలు పెట్టాడు పుష్ప సంభవం చూపించారు. పుష్ప అంటూ పాన్ ఇండియా మొత్తం తగ్గేదేలే అనిపించారు. అల్లు అర్జున్ ని పాన్ ఇండియా స్టార్ చేసారు సుకుమార్. ఇప్పటివరకు ఏ టాలీవుడ్ హీరో సాధించలేని నేషనల్ బెస్ట్ యాక్టర్ అవార్డు అల్లు అర్జున్ సాధించారంటే ఆయనతో ఆ రేంజ్ లో సుకుమార్ యాక్టింగ్ చేయించారు. త్వరలో పుష్ప 2 కోసం ప్రపంచం మొత్తం ఎదురుచూస్తుంది. ఇప్పటికే లవ్ స్టోరీల్లో సరికొత్తవి చూపించేసారు. ఇక మాస్ కమర్షియాలిటీలో అందర్నీ మించిపోయారు. మరి రాబోయే రామ్ చరణ్ సినిమాతో ఇంకే రేంజ్ లో కొత్త కథని చూపించి రికార్డులు సెట్ చేస్తారో చూడాలి. ఇక సుకుమార్ దగ్గర దర్శకత్వ శాఖలో పని చేసిన చాలా మంది ఇప్పుడు దర్శకులుగా మారి హిట్స్ కొడుతున్నారు. తన శిష్యుల సినిమా ప్రమోషన్స్ కి వచ్చి మరీ వాళ్ళకి సపోర్ట్ చేస్తారు. అందుకే సుక్కు మాస్టర్ చాలా స్పెషల్.



వాడవల్లి శ్రీధర్
– హైదరాబాద్





సూర్య చిత్ర
శుక్రవారం 10 మే 2024

# హీరోలు డేట్లు ఇవ్వక.. టాలీవుడ్ డైరెక్టర్లు బాలీవుడ్‌కి పరుగులు

టాలీవుడ్ డైరెక్టర్లు బాలీవుడ్ లో సినిమాలు చేయడం అనేది చాలా అరుదుగా జరుగుతుంటుంది. హిందీ నటులతో సినిమాలు చేయాలి అన్న ఆసక్తి కూడా మన దర్శకుల్లో పెద్దగా కనిపించేది కాదు. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది. బాలీవుడ్ తారాగణం టాలీవుడ్ కి రావడమే కాదు...టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కి వెళ్లి సినిమాలు చేస్తున్న మనోళ్ల జాబితా రోజు రోజుకి పెరుగుతంది. అందులో సందీప్ రెడ్డి వంగ తొలి సినిమాతోనే స్టాంప్ వేసేసాడు.






'అర్జున్ రెడ్డి'ని..'కబీర్ సింగ్' గా రీమేక్ చేసి అక్కడా బ్లాక్ బస్టర్ కొట్లాడు. అటుపై తెలుగులో అవకాశాలు వచ్చినా కాదని రణబీర్ కపూర్ తో 'యానిమల్' చేసి పాన్ ఇండియాలో సంచలనమయ్యారు. 'జెర్సీ' రీమేక్ తో గౌతమ్ తిన్ననూరి కూడా అదే తరహా సక్సెస్ ప్లాన్ చేసినా ఆశించిన







ఫలితం రాలేదు. వినాయక్ కూడా 'ఛత్రపతి' రీమేక్ తో హిందీకెళ్లారు గానీ పనవ్వలేదు. తాజాగా రణవీర్ సింగ్ తో ప్రశాంత్ వర్మ ఓ సినిమా ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. 'హనుమాన్' తో పాన్ ఇండియాలో సక్సెస్ అవ్వడంతో తదుపరి ప్రాజెక్ట్ హిందీలో ప్లాన్ చేసుకున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. ఇదొక పీరియాడిక్ యాక్షన్ డ్రామ. 'రాక్షస్' అనే టైటిల్ కూడా ప్రచారంలోకి వచ్చింది. అలాగే గోపీచంద్ మలినేని కూడా సన్ని డియోల్ తో ఓ సినిమా ప్లాన్ చేస్తున్నాడు. ఇది గోపీ మార్క్ యాక్షన్ చిత్రమని సమాచారం. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. వచ్చె నెలలో రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుంది. ఈ చిత్రాన్ని కూడా మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించడం విశేషం. ఇక 'వారసుడు' తర్వాత వంశీ పైడి పల్లి షాహిద్ కపూర్ ని టార్గెట్ చేసాడు. హిందీలో వంశీ తొలి సినిమా ఇదే. గోల్డ్ మైన్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. టాలీవుడ్ నుంచి కూడా ఓ బడా నిర్మాణ సంస్థ భాగమవుతుంది. ఇదే ఏడాది ప్రాజెక్ట్ పట్టాలెక్కనుంది.

ఇక 'బేబి' హిట్‌తో సాయిరాజేష్ బాగా ఫేమస్ అయ్యాడు. ఆ సినిమా ఇక్కడ 100 కోట్లు రాబట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడీ చిత్రాన్ని బాలీవుడ్ లో రీమేక్ చేస్తున్నాడు. ఈ సినిమాతో ఓ స్టార్ కిడ్ పరిచయమవుతుందని సమాచారం. అయితే ఈ దర్శకులంతా బాలీవుడ్ బాట పట్టడానికి మరో కారణం కూడా వినిపిస్తుంది. తెలుగు స్టార్ హీరోలంతా బిజీగా ఉండటంతో వాళ్లు డేట్లు సర్దుబాటు చేయడం కుదరకపోవడంతో దర్శకులంతా హిందీ హీరోలతో కమిట్ అవుతున్నారు? అనే వాదన పరిశ్రమలో బలంగా వినిపిస్తుంది.





# హాట్ బ్యూటీకి అక్కడ పరిస్థితి ఎలా ఉందో



'కంచె' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన అందాల భామ ప్రగ్యా జైస్వాల్ కెరీర్ ఆశించిన విధంగా ముందుకి సాగడం లేదు. అందం అభినయం ఉన్నా ఎందుకనో క్రేజీ ఆఫర్స్ అందులోపోయింది. టాలీవుడ్ స్టార్ హీరోలతో నటించినా 'స్టార్' స్టేటస్ సాధించలేకపోయింది. ఇటీవల కాలంలో ఆమెకు తెలుగులో అవకాశాలు సన్నగిల్లాయి. గత రెండేళ్లలో ప్రగ్యా నుంచి ఒక్కటంటే ఒక్క సినిమా కూడా రాలేదు. ఈ నేపథ్యంలో అమ్మడు ఇప్పుడు మళ్లీ బాలీవుడ్ మీద దృష్టి సారించింది. దశాబ్ద కాలం తర్వాత హిందీ సినిమా ఆఫర్ దక్కించుకుంది. బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ హీరోగా నటిస్తున్న 'ఖేల్ ఖేల్ మేన్' అనే చిత్రంలో ప్రగ్యా జైస్వాల్ కీలక పాత్ర పోషిస్తోంది. 2014లో వచ్చిన 'టిటూ ' తర్వాత ఆమె నటిస్తున్న హిందీ చిత్రమిదే. నిజానికి క్రిష్ జాగర్లమూడి డైరెక్ట్ చేసిన 'ఠాగూర్' హిందీ రీమేక్ గబ్బర్ ఈజ్ బ్యాక్' మూవీలో అక్షయ్ తో కలిసి నటించాల్సి ఉంది. కానీ కొన్ని కారణాల వల్ల ఆ ఛాన్స్ మిస్ అయిందని ప్రగ్యా స్వయంగా వెల్లడించింది. ప్రగ్యా జైస్వాల్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో అక్షయ్ కుమార్ తో కలిసి నటించిన అనుభవాన్ని ప్రేక్షకులతో పంచుకుంది. 'గబ్బర్ ఈజ్ బ్యాక్' చిత్రం కోసం ఆడిషన్ ఇచ్చానని, కొన్ని కారణాల వల్ల అందులో నటించే అవకాశం రాలేదని చెప్పింది. దాదాపు పదేళ్ల తర్వాత ఇప్పుడు ఆయన హీరోగా నటిస్తున్న 'ఖేల్ ఖేల్ మే'లో కీలక పాత్ర పోషిస్తున్నాను. ఇన్నాళ్లకు మళ్లీ ఆ అవకాశం రావడం యాదృచ్ఛికమని, ఇది తన అదృష్టంగా భావిస్తున్నానని ప్రగ్యా తెలిపింది. అక్షయ్ కుమార్ తో స్క్రీన్ షేర్ చేసుకోవడం గర్వంగా ఉంది. 'ఖేల్ ఖేల్ మే' సినిమా నా దగ్గరికి వచ్చినప్పుడు ఇందులో నాకు సరైన పాత్ర లభించిందని హ్యాపీగా ఫీల్ అయ్యాను అని ప్రగ్యా చెప్పింది. మొదట్లో అక్షయ్ తో కలిసి నటించడానికి చాలా భయపడ్డానని తెలిపింది. కొద్ది రోజులకి ఆయన దగ్గరికి వెళ్లి తనను తాను పరిచయం చేసుకున్నానని, ఆయన ఎంతో ఎంకరేజ్ చేశారని చెప్పుకొచ్చింది ప్రగ్యా. మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ కు చెందిన ప్రగ్యా జైస్వాల్.. 'విరాట్టు' అనే తమిళ సినిమాతో హీరోయిన్ గా తెరంగేట్రం చేసింది. ఆ తర్వాత టిటూ ఎంబీఏ' మూవీతో హిందీ చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టింది. ఇక 2015లో 'మిర్చి లాంటి కుర్రాడు' చిత్రంతో టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది. క్రిష్ దర్శకత్వంలో వచ్చిన 'కంచె' సినిమాతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకోవడమే కాదు, ఉత్తమ నటిగా సౌత్ ఫిలింఫేర్ అవార్డ్ అందుకుంది. 'ఓం నమో వేంకటేశాయ' సినిమాలో అక్కినేని నాగార్జునకు జోడీగా నటించింది. ప్రగ్యా ఆ తర్వాత మంచు మనోజ్ సరసన నటించిన 'గుంటూరోడు', సాయి ధరమ్ తేజ్‌తో కలిసి చేసిన 'నక్షత్రం' సినిమాలు బాక్సఫీస్ వద్ద నిరాశ పరిచాయి. 'జయ జానకీ నాయక' లో సెకండ్ హీరోయిన్ పాత్ర పోషించిన ప్రగ్యా.. 'ఆచారి అమెరికా యాత్ర' తో మరో ఫ్లాప్ రుచి చూసింది. నందమూరి బాలకృష్ణతో నటించిన 'అఖండ' సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఆ వెంటనే వచ్చిన 'సన్ ఆఫ్ ఇండియా' భారీ డిజాస్టర్ అయింది. దీంతో చాలా గ్యాప్ తర్వాత ఇప్పుడు హిందీలో చేస్తున్న 'ఖేల్ ఖేల్ మే' చిత్రంపై అమ్మడు బోలెడన్ని ఆశలు పెట్టుకుంది. మరి ఈసారైనా ఆమెకి బాలీవుడ్ లో మంచి హిట్ లభిస్తుందేమో చూడాలి.

# ధనుష్ 10గంటలు అలానే ఉన్నాడు



సినిమా ఇండస్ట్రీలో ఎంతో మంది హీరోలు ఉన్నారు. అయితే కొద్ది మంది మాత్రమే రియల్ హీరోలు ఉన్నారు. అలాంటి రియల్ హీరోల్లో ధనుష్ ఒక్కడు అంటూ ఆయన ఫ్యాన్స్ తెగ ముచ్చట పడుతారు. ఇతర హీరోలకు సాధ్యం కాని ఎన్నో రికార్డులను, ఎన్నో అరుదైన గౌరవాన్ని ధనుష్ దక్కించుకున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం ధనుష్ కుబేరా సినిమాలో నటిస్తు న్నాడు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతున్న కుబేర సినిమా షూటింగ్ చకచకా సాగుతోంది. సినిమా కథ డిమాండ్ మేరకు హీరో ధనుష్ కొన్ని సన్నివే శాల్లో డంపింగ్ యార్డ్ వద్ద కనిపించాల్సి ఉంటుందట. ఇటీవల ఆ షాట్స్ ను చిత్రీకరించారు. డంపింగ్ యార్డ్ సన్నివేశాల కోసం ధనుష్ ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 10 గంటల పాటు అక్కడే ఉన్నాడట. సాధారణ జనాలు కనీసం 5 నిమిషాలు కూడా ఉండటం కష్టం. రోడ్డు మీద వెళ్తున్న సమయంలో డపింగ్ యార్డ్ కనిపిస్తే త్వరగా వెళ్లాలని స్పీడ్ గా వెళ్తాం. అలాంటిది 10 గంటలు ఉండటం అంటే మామూలు విషయం కాదు. 10 గంటలు నిలవడం కోసం ధనుష్ ప్రత్యేక ఏర్పాట్లు ఏమీ తీసుకోలేదు. కనీసం ముక్కుకు మాస్క్ కూడా ధరించలేదు. షూటింగ్ జరుగుతున్నంత సమయం కూడా అక్కడే ఉన్నాడు తప్ప బయటకు రాలేదు. ఇలాంటి డెడికేషన్ కేవలం ధనుష్ లో మాత్రమే చూస్తామని ఫ్యాన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కుబేరా సినిమాలో ధనుష్ తో పాటు తెలుగు సీనియర్ స్టార్ హీరో నాగార్జున కూడా నటిస్తున్నాడు. ర్ష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో మరో హీరోయిన్ గా ఉండబోతుందనే వార్తలు వస్తున్నాయి. త్వరలో అన్ని విషయాలపై క్లారిటీ రానున్నాయి.













ప్రశన్నవదనం

ఫొటోలుః హర్షవర్ధన్

www.suryaa.com cinema@suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం

# సూర్య చిత్ర

ENTERTAINMENT UNLIMITED



నందినిరాయ్